సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

మంగళవారం । 19 । మే । 2026

అనుమానాస్పద స్థితిలో...
చక్రాయపేట మండలంలోని గాలివీడు క్రాస్‌లో గల కల్వర్టు కింద అనుమానాస్పద స్థితిలో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన సంచలనం రేపింది. - 8లో

ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి
ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' నిర్వహించారు. - 8లో

వాతావరణం
గరిష్టం/కనిష్టం 41.8 /28.4
జిల్లాలో సోమవారం 28.4 - 41.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 4.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్.

న్యూస్‌లీల్

నేడు బంగారు దుకాణాల బంద్

ప్రొద్దుటూరు : ఏడాది పాటు బంగారం కొనుగోలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందుకు నిరసనగా రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ పిలుపు మేరకు ప్రొద్దుటూరులో మంగళవారం బంగారు దుకాణాలు బంద్ చేయనున్నారు. తాలూకా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాష, యు.ఇలియాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించి, స్వర్ణకార సంఘం భవనంలో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.

21న మహిళల క్రికెట్ ఎంపికలు

కడప వైఎస్ఆర్ సర్కిల్: ఈ నెల 21న సీనియర్స్, అండర్ -23, అండర్ -19, -అండర్ -15 మహిళల క్రికెట్ ఎంపికలు నిర్వహించనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్సార్ డిస్ట్రిక్ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఎంపికలకు హాజరయ్యేవారు ఆధార్ కార్డు కాపీ, బర్త్ సర్టిఫికెట్, టెన్త్ మార్క్ లిస్ట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకురావాలన్నారు. ఉదయం 8 గంటలకు వైఎస్ఆర్ఆన్ ఏసీఏ స్టేడియంలో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు.

మహిళా భవన్‌కు తాళం!

తొండూరులో తెరుచుకోని మహిళా భవన్ తలుపులు

తొండూరు : విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా డ్యూటీలకు హాజరవుతున్నారు. ఇదిగో తాళం వేసి ఉన్న మహిళా భవన్ చిత్రమే ఇందుకు సాక్ష్యం. అప్పుల కోసం, పొదుపు ఖాతాల వివరాల కోసం, పథకాల సమాచారం కోసం ఉదయం 9:30 నుంచి కార్యాలయం వద్ద వేచి ఉన్న డ్వాక్రా మహిళలు ఉదయం 11 దాటినా అధికారులు రాకపోయేసరికి నిరాశగా వెనుదిరిగారు. 'రోజు కూలీ వదులుకొని వస్తే తాళం వేసి ఉంది. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని' మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాలు వారానికి 6రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉండాలి. కానీ సిబ్బంది నిర్లక్ష్యం, సమయపాలన లోపంతో మహిళలు గంటల తరబడి వేచి ఉండి వెళ్లిపోతున్న ఘటనలు జరుగుతున్నాయి.

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

– డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి

కడప అగ్రికల్చర్: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకంట సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. కడప ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సబంధించిన వంటవారికి, నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమె మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ప్రతి ఒక్కరికీ మంచి అనుభవం వస్తుందన్నారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత, అధిపతి వి శిల్పకళ పలు సూచనలు చేశారు. కేవికే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

– ఆర్.ఐ.ఓ, టి.ఎన్ వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్ ఆర్ఐఓ టీఎస్ వెంకటేశ్వర్లు

కడప ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్మీడియట్ ఆర్ఐఓ టీఎస్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం కడప మరియాపురంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్ సెమినార్ హాల్‌లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు పరీక్షల నిర్వహణపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. జిల్లాలో 46 కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండన్నర గంటల నుంచి ఐదున్నర గంటల వరకు రెండు సెషన్స్‌లలో జరుగుతాయని తెలిపారు. డి.ఇ.సి.మెంబర్లు పాల్గొన్నారు.

పెట్రో మంటపై నిరసనల జ్వాల

పెట్రో ధరల పెంపుపై నిరసనలు భగ్గుమన్నాయి.. అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామన్న బాబు మాటలు ఇప్పుడేమయ్యాయని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రశ్నించాయి. నాడు కోతలు కోసి.. నేడు నిలువునా వాతలు పెడుతున్న కూటమి తీరుపై దునుమాడాయి. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నిరసనలకు జనం స్వచ్ఛందంగా మద్దతు పలికారు. ప్లకార్డులు చేతబట్టి నిరసనల్లో పాల్గొన్నారు. చంద్రబాబు, పవన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, జనం

- ప్రభుత్వాలపై ప్రజాగ్రహం
- ఇంధన ధరల పెంపుపై వైఎస్సార్‌సీపీ పోరు!
- జిల్లా వ్యాప్తంగా కదం తొక్కిన పార్టీ శ్రేణులు.
- కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి.
- జిల్లా వ్యాప్తంగా దద్దరిల్లిన ధర్నాలు, నిరసన ర్యాలీలు

కడప కార్పొరేషన్: పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు, యువత, రైతులు రోడ్ల మీదకు వచ్చి ప్రభుత్వ నడ్డివిరిచే చర్యలను తీవ్రంగా ఖండించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డీఓలకు వినతిపత్రాలు అందజేశారు.

- జిల్లా కేంద్రమైన కడపలో మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా ఆధ్వర్యంలో ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ పాకా సురేష్ కుమార్ పాల్గొన్నారు. ప్లకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డీఓ కార్యాలయ ఏఓ శంకరయ్యకు వినతిపత్రమిచ్చారు. ఎస్ఈసీ సభ్యులు యానాదయ్య, పి. జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

- ఏపీలోనే ఆయిల్ ధరలు ఎక్కువ

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రాచమల్లు తదితరులు

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ప్రొద్దుటూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆటో తోలుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలోనే ఎక్కువ ధరలు ఉండటం మన దురదృష్టమన్నారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.

- వాహనానికి తాడుకట్టి..

పులివెందులలో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. బొలెరో వాహనానికి తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలిపారు. ఆర్‌డీఓ కార్యాలయం వద్దకు చేరుకొని ఆర్‌డీఓ చిన్నయ్యకు వినతిపత్రమిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డి, చవ్వా దుశ్యంతరెడ్డి పాల్గొన్నారు.

- బాబు.. బాదుడే బాదుడే

పెట్రోల్ బంకు వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జమ్మలమడుగు పట్టణంలో ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డీఓ కార్యాలయ ఏఓ ఇక్బాల్ బాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి, ఎస్ఈసీ సభ్యులు గిరధర్‌రెడ్డి పాల్గొన్నారు.

- ధరలు తగ్గించు బాబూ..

ఆర్డీఓకు వినతిపత్రమిస్తున్న ఎమ్మెల్యే సుధ, నేతలు

బద్వేల్ పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ ఆధ్వర్యంలో ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డీఓ చంద్రమోహన్‌ను వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ వి. రాజగోపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- రాజంపేటలో భారీ ర్యాలీ

నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే ఆకేపాటి, పోలా, అనిల్‌రెడ్డి

రాజంపేట పట్టణంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకేపాటి అనిల్ కుమార్‌రెడ్డి, చొప్పా యల్లారెడ్డి, పట్టణ కన్వీనర్ కృష్ణారావు, ఏకుల రాజేశ్వరిరెడ్డి పాల్గొన్నారు.

- అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు దిట్ట

నిరసనలో పాల్గొన్న రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, లోకేష్‌లకు ఎవరూ సాటిరారన్నారు. అనంతరం ఎంపీడీఓ శ్రీధర్ నాయుడుకు వినతి పత్రమిచ్చారు.

సాగులో విత్తన ఎంపిక కీలకం

మహానంది వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్, ఎ వీరయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మహానంది వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ ఎ.వీరయ్య

కడప అగ్రికల్చర్: పంటల సాగులో విత్తన ఎంపిక చాలా ముఖ్యమని మహానంది వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ ఎ.వీరయ్య పేర్కొన్నారు. కేవీకే ఆధ్వర్యంలో కడప సమీపంలోని తాడిగొట్ట గ్రామంలో సోమవారం మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడు తగిన ప్రతిఫలం లభిస్తుందన్నారు. సమయానికి చీడ పీడలను గుర్తించి సకాలంలో సస్యరక్షణ చర్యల ద్వారా పంట ఖర్చును తగ్గించుకోవడమే కాక అధిక దిగుబడులను కూడా సాధించవచ్చన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డా. వి. శిల్పకళ , ఏరువాక కేంద్ర సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి డా. పి. పద్మజ, మృత్తికా విభాగం సహాయాచార్యులు డా. పి.వి. గీత తదితరులు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు సమీకృత వ్యవసాయ పద్ధతులు, నేల, నీటి సంరక్షణ పద్ధతులు, సోలార్ స్సింగ్ వంటి అంశాలపై ప్రతిమలను, విత్తనాలను, చార్ట్‌లను, మోడల్స్‌ను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన
ఏర్పాట్ల పరిశీలన

కొండాపురం: జమ్మలమడుగు నియోజకవర్గంలోని టి. కోడూరు గ్రామం వద్ద సెయిల్ సోలార్ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవానికి ఈ నెల22న రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సోమవారం సాయంత్రం పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ నిధి మీనా, జమ్మలమడుగు డీఎస్పీ కె. వెంకటేశ్వర రావు, ఆర్డీఓ, సీఐ రాజా, ఎస్ఐ మంజునాథ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ

ఫిర్యాదులను గడువులోపు పరిష్కరించాలి

డీఆర్వో మల్లికార్జునుడు

ఆర్జీలు స్వీకరిస్తున్న డీఆర్వో మల్లికార్జునుడు

కడప సెవెన్ రోడ్స్: ఆర్జీదారుల సమస్యలను గడువులోపు పరిష్కరించాలని డీఆర్వో మల్లికార్జునుడు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డీఆర్ఓ ఇతర అధికారులు ఆర్జీలు స్వీకరించారు.

- సుండుపల్లి మండలంలో 70 శాతం రైతులు మామిడి తోటల వల్ల జీవనం సాగిస్తున్నారని ఆ మండలానికి చెందిన రామ శ్రీనివాస్ తెలిపారు. మామిడి కోతకు వచ్చిన ప్రస్తుత దశలో వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించి వేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర అందించి అదుకోవాలని కోరారు.
- బుగ్గవంక డ్యాం కట్టపై అడవిని తలపించేలా కంప చెట్లు పెరిగాయని ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి తెలిపారు. ఇందువల్ల రానున్న రోజుల్లో కట్ట తెగిపోయేందుకు ఎక్కువ అవకాశం ఉందని తక్షణమే కంప చెట్లు తొలగించాలని కోరారు.
- చెన్నూరు మండలంలోని సిరి మెగా టౌన్‌షిప్‌లో తాగునీటి వసతి కల్పించాలని టి. ప్రభాకర్‌రెడ్డి కోరారు.
- తన ఆధార్‌కార్డులోని తప్పులు సరిచేసి ఇళ్లు మంజూరు చేయాలని వేంపల్లికి చెందిన టి. లక్ష్మీదేవి కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో సుబ్రమణ్యం , డీఆర్‌డీఏ పిడి రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తం..అయోమయం!

- వివాదాస్పదంగా కడప కార్పొరేషన్ వార్డుల పునర్విభజన
- 50 నుంచి 66కు పెరిగిన వార్డుల సంఖ్య.
- పూర్తిగా వేరుపడిన కడప, కమలాపురం నియోజకవర్గ ఓటర్లు.
- నిబంధనలకు విరుద్ధంగా జనాభా విభజన: అతి చిన్న వార్డుగా 21, పెద్ద వార్డులుగా 20, 48, 50.
- రహస్యంగా నోటిఫికేషన్ విడుదల చేయడంపై రాజకీయ పార్టీల ఆగ్రహం

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో చేపట్టిన వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఎటువంటి శాస్త్రీయత లేకుండా, అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఈ విభజన జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నూతన పునర్విభజన ప్రకారం ఇదివరకు 50 గా ఉన్న వార్డుల సంఖ్య ఇప్పుడు 66కు పెరిగింది.

నిబంధనలు పక్కనబెట్టి జనాభా విభజన!

ప్రతి వార్డులోనూ 4 వేల నుంచి 5 వేల లోపు జనాభా ఉండేలా సమతుల్యత పాటించాలనేది ప్రాథమిక నిబంధన. అలాగే నిబంధనల ప్రకారం డివిజన్ జనాభా సగటు కంటే పది శాతానికి మించి ఎక్కువ లేదా తక్కువగా ఉండకూడదు. కానీ కడప కార్పొరేషన్‌లో ఈ రూల్స్ పూర్తిగా గాలికొదిలేశారు.

అతి చిన్న వార్డు: 21వ డివిజన్ భౌగోళికంగా పెద్దగా కనిపిస్తున్నప్పటికీ, కేవలం 2,467 జనాభాతో అత్యంత చిన్న డివిజన్‌గా అవతరించింది. ఆ తర్వాత స్థానంలో 3,176 జనాభాతో 66వ డివిజన్ ఉంది.

55, 54, 43 డివిజన్లు చాలా చిన్నవిగా కనిపిస్తున్నాయి.

అతి పెద్ద వార్డులు:

మంది జనాభాతో 20, 48, 50 వార్డులు అత్యంత పెద్ద డివిజన్లుగా ఏర్పడ్డాయి. ఆ తర్వాత స్థానంలో 5,692 జనాభాతో 61వ వార్డు ఉంది. నగర శివార్లలోని 2వ డివిజన్ విస్తీర్ణంలో (ఏరియా పరంగా) అతిపెద్ద డివిజన్‌గా ఏర్పాటైంది.

రాజకీయ విభేదాలతో ఓటర్ల విభజన?

పునర్విభజనలో కడప, కమలాపురం నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు పూర్తిగా వేరుపడిపోయారు. కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డిల మధ్య ఉన్న విభేదాల కారణంగానే కమలాపురం ఓటర్లు కడపలో కలవకుండా చర్యలు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనివల్ల కమలాపురానికే ఆరు వార్డులు ప్రత్యేకంగా ఏర్పడ్డాయి. నిజానికి 2005లోనే కమలాపురం నియోజకవర్గానికి చెందిన పంచాయితీలను కార్పొరేషన్‌లో విలీనం చేశారు. ఇప్పుడు ఆ ఓటర్లను పక్కనబెట్టి పునర్విభజన చేయడం ప్రాథమిక సూత్రాలకే విరుద్ధమనే వాదనలు వినిపిస్తున్నాయి.

నిబంధనలు పక్కనబెట్టి 'జిగ్‌జాగ్' విభజన!

రోడ్లు, డ్రైనేజీ కాలువలు, రైల్వే ట్రాక్‌లు, జంక్షన్లు వంటి వాటిని సరిహద్దులుగా చూపుతూ, నార్త్ (ఉత్తరం) నుండి మొదలుపెట్టి క్లాక్‌వైజ్ (గడియారపు ముల్లు తిరిగే దిశ) డైరెక్షన్‌లో వార్డుల పునర్విభజన చేయాల్సి ఉంటుంది. కానీ కడప కార్పొరేషన్‌లో అనేక వార్డులు జిగ్‌జాగ్‌గా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా, చివరి డివిజన్‌లో రావాల్సిన పాలెంపల్లెను దేవునికడపలో కలపడం ఇప్పుడు నగరంలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

రాత్రికి రాత్రే రహస్య నోటిఫికేషన్!

ఆదివారం రాత్రి కార్పొరేషన్ కమిషనర్ హెచ్.ఎస్. భావన ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అయితే, రాజకీయ పార్టీల నాయకులకు రాత్రి పొద్దుపోయాక ఈ సమాచారం ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు మొదటి నుండి ఈ ప్రక్రియను అత్యంత రహస్యంగా ఉంచారని, మీడియాకు కూడా కనీస సమాచారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎమ్మెల్యే మాధవి, టీడీపీ రీజనల్ ఇన్‌చార్జి ఆర్. శ్రీనివాసులరెడ్డిలతో అధికారులు పలుమార్లు రహస్యంగా భేటీ అయి, వారు చెప్పినట్లే డివిజన్లను ఇష్టానుసారంగా ముక్కలు చేశారని విమర్శలు వస్తున్నాయి.

వార్డుల పునర్విభజన ప్రతిపాదనలు విడుదల

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 66 డివిజన్లుగా డీ-లిమిటేషన్ (పునర్విభజన) చేయుటకు సంబంధించిన ప్రతిపాదనలు, పూర్తి వివరాలు మరియు మ్యాపులను నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎస్. భావన సోమవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ డీ-లిమిటేషన్ ప్రక్రియలో భాగంగా ప్రతి డివిజన్ పరిధి, జనాభా, భౌగోళిక పరిస్థితులు మరియు పరిపాలనా సౌలభ్యాలను పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు రూపొందించబడినట్లు తెలిపారు. ప్రజలు విడుదల చేసిన మ్యాపులు మరియు వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉన్నట్లయితే 18-05-2026 నుండి 24-05-2026 వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌లో లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రజల నుండి అందిన అభ్యంతరాలు మరియు సూచనలను పరిశీలించిన అనంతరం తుది ప్రతిపాదనలు సిద్ధం చేయబడతాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్‌చంద్ర, సీపీ శైలజ, ఏసీపీలు మునిరత్నం, మునిలక్ష్మి, టీపీవో రత్నరాజు పాల్గొన్నారు.

వార్డుల పునర్విభజన మ్యాపును విడుదల చేస్తున్న కమిషనర్ హెచ్ఎస్ భావన

కేకును కట్ చేసినట్లు చేశారు.. న్యాయపోరాటం చేస్తా

'పునర్విభజన పేరుతో వార్డులను కేక్ కట్ చేసినట్లు ఇష్టం వచ్చినట్లు కట్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేయడమే ప్రాథమికంగా తప్పు. ఈ జనాభా లెక్కల ప్రకారం 2019లోనే ఇదివరకే ఒకసారి విభజన చేశారు. మళ్లీ చేయాలంటే కొత్త జనాభా లెక్కల ప్రకారమే చేయాలి. అయినా ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. కేవలం టీడీపీ నాయకులకు రాజకీయ పునరావాసం కల్పించడానికి, రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రక్రియను వారికి అనుకూలంగా మార్చుకోవడానికే ఈ కుట్రకు తెరలేపారు. ఈ ప్రక్రియలో అధికారులు ఎలాంటి నిబంధనలు పాటించలేదు. దీనిపై తాము ఎక్కడికక్కడ అభ్యంతరాలు లేవనెత్తుతాం.. అవసరమైతే కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తాం.

– పాకా సురేష్ కుమార్, మాజీ మేయర్.

క్లుప్తంగా

ఐటీఐలలో అడ్మిషన్లు ప్రారంభం

కడప ఎడ్యుకేషన్: వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2026-27/28 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ప్రభుత్వ మైనార్టీ ఐటీఐల జిల్లా కన్వీనర్ జ్ఞానకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్ లేదా పెయిల్ విద్యార్థులు (14 ఏళ్లు పూర్తి అయిన వారు) దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 10వ తరగతి మార్కుల ఆధారంగా మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. కావున అర్హత కలిగిన అభ్యర్థులు తమ 10వ తరగతి మార్కుల జాబితా, కులధ్రువీకరణ పత్రం, టీసీ, ఆధార్‌కార్డు, ఫొటో, మెయిల్ ఐడీతోపాటు పర్మినెంట్‌గా ఉపయోగించే మొబైల్ నంబర్‌తో దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ వద్దకు వెళ్లి జ్జీజ్జీ.స్ ఇ:జౌ8.జ్జీ.ఇ వెబ్‌సైట్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. లేదా అభ్యర్థులు స్వయంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు జూన్ 30వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. కావున అభ్యర్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకుని వెరిఫికేషన్ కూడా చేయించుకోవాలని వివరించారు.

క్రీడా అకాడమీలో ప్రవేశాలకు ఎంపికలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాలకు మూడు జిల్లాల్లో వివిధ క్రీడాంశాల్లో శిక్షణ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో గౌస్‌బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 19 ఏళ్ల వయసు గల క్రీడాకారులు అర్హులన్నారు. ఆసక్తి గల వారు నిర్ణీత తేదీల్లో ఎంపిక ప్రదేశంలో పాల్గొని, వారి బంగారు భవిష్యత్‌కు బాట వేసుకోవాలన్నారు.

- 25న తిరుపతిలో శ్రీనివాస కాంప్లెక్స్‌లో బాల బాలికలకు జూడో, బ్యాడ్మింటన్, 26న బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్ బాలురు, 28న రైఫిల్ షూటింగ్ (డే బోర్డర్), లాన్ టెన్నిస్ ఎంపికలు ఉంటాయన్నారు. క్రీడాకారులు డీఎస్‌డీవో శశిధర్ సెల్ 9866317312 నంబర్‌ను సంప్రదించాలన్నారు.
- కాకినాడలో డీఎస్ఏ స్టేడియంలో బాలికలకు 29న వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్స్, 30న హాకీ, ఖోఖో ఎంపికలు ఉంటాయన్నారు. క్రీడాకారులు డీఎస్‌డీవో సతీష్ సెల్ నంబర్ 8712622568ను సంప్రదించాలన్నారు.
- విశాఖపట్నంలోని కొమ్మద్దిలో బాలురకు 31న అథ్లెటిక్స్, సైక్లింగ్ జూన్ 1న వాటర్ స్పోర్ట్స్ ఎంపికలు ఉంటాయన్నారు. క్రీడాకారులు డీఎస్‌డీవో జూన్ గల్లెట్ సెల్: 9849908638 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో భార్యాభర్తలు మృతి

- ప్రమాదం అంటున్న పోలీసులు
- మృతుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు

సంఘటన స్థలంలో దీపిక మృతదేహం

మహేష్ నాయక్ మృతదేహం

మహేష్ నాయక్ (ఫైల్)

దీపిక (ఫైల్)

చక్రాయపేట : మండలంలోని గాలివీడు క్రాస్‌లో గల కల్వర్టు కింద అనుమానాస్పద స్థితిలో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన సంచలనం రేపింది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ఘటన సోమవారం దావానంలా వ్యాపించింది. మృతులు పులివెందుల టౌన్ నగరి గుట్టకు చెందిన బుకే మహేష్ నాయక్(25), కాళ్ల దీపిక(21) గా పోలీసులు గుర్తించారు. సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందని ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొంటుంటే.. అక్కడ చూసిన వారు మాత్రం హత్యలే అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మహేష్‌నాయక్ తల్లి సుజాత లింగాల మండలంలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. తండ్రి మంగే నాయక్ రైతు. వీరికి ఏకైక సంతానమైన మహేష్ నాయక్ ఓ ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసే వాడు. గత విద్యాసంవత్సరం ప్రారంభ సమయంలో ఆ పాఠశాలలో విద్యార్థులు లేరని మూసివేశారు. దీంతో విద్యాశాఖ అధికారులు ఆయనను వేంపల్లె టౌన్ శ్రీరామనగర్ ప్రభుత్వ పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపడంతో అక్కడ పని చేస్తున్నారు. అలాగే కాళ్ల దీపిక విజయనగరం జిల్లా నెలిమర్ల మండలం జర్జాపుపేటలోని శివాలయం వీధికి చెందిన గంగాధర్ (ఎక్స్‌ఆర్మీ) కుమార్తె. ఈమె పులివెందులలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ చదువుతుండేది. దీంతో వీరిద్దరి మధ్యన ఏర్పడిన పరిచయం ప్రేమగా మారడంతో.. పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. అయితే దీపిక బంధువులు మాత్రం తమ అమ్మాయికి వివాహం కాలేదని చెబుతున్నారు. మహేష్‌నాయక్ పాఠశాలకు వచ్చే సమయంలో ఆయనతో కలిసి వేంపల్లెకు వస్తుండేదని అతని సన్నిహితులు పేర్కొంటున్నారు.

ఆ సమయంలో వారు ఎక్కడికి వెళ్తున్నారో..

సంఘటన అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో జరిగి ఉంటుందని పోలీసులు పేర్కొంటున్నారు. ఆ సమయంలో వారు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతుండగా.. ఈ ఘటన జరిగిందనే విషయం తెలియరాలేదు. రాత్రి 8-45 గంటలకు తిరుపతిలోని రిలయన్స్ మాల్‌లో షాపింగ్ చేసినట్లు కొన్ని ఆధారాలు ఉన్నాయని ఎస్సై చెబుతున్నారు. పులివెందుల నుంచి వారిద్దరూ ద్విచక్ర వాహనంలో తిరుపతికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగిందని పోలీసుల వాదన. ఆ సమయంలో వారు వస్తూ నిద్ర మత్తులో రోడ్డు పక్కన కల్వర్టు వద్ద కాలువలో పడి చనిపోయారని పోలీసులు చెబుతుంటే.. సంఘటన చూసిన వారు మాత్రం బైక్ పెద్దగా దెబ్బతినలేదని, ఆమె తల నుజ్జునుజ్జుగా అయిందని చర్చించుకుంటున్నారు. పైగా మహేష్ మృతదేహం కల్వర్టు కింద దూరంగా ఎందుకు పడుతుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎన్నెన్నో అనుమానాలు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన వారు పేర్కొంటున్నారు. ప్రమాదవశాత్తా లేక హత్యా అనే విషయాన్ని పోలీసులు నిగ్గు తేల్చాల్సి ఉంది. కాగా వారిద్దరూ బాగా డ్యాన్స్ చేస్తారని, పిల్లలకు డ్యాన్స్ కూడా నేర్పిస్తుంటారని పలువురు పేర్కొన్నారు.

పులివెందులకు మృతదేహాలు

గాలివీడు క్రాస్ వద్ద చనిపోయిన మహేష్ నాయక్, దీపికల మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే దీపిక తల్లిదండ్రులు విజయనగరం జిల్లా నుంచి బయలుదేరడంతో వారి కోసం పోస్టుమార్టాన్ని మంగళవారానికి వాయిదా వేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుల తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా

పతకాలు సాధించిన క్రీడాకారులతో నిర్వాహకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : తెలంగాణ రాష్ట్రంలోని గద్వాలలో జరిగిన 16వ జాతీయ స్థాయి ఓపెన్ తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటినట్లు జిల్లా తైక్వాండో కార్యదర్శి నాయబ్ రసూల్ తెలిపారు. ఈ పోటీలకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, జిల్లా నుంచి 16 మంది క్రీడాకారులు పాల్గొని 11 పతకాలు సాధించడం జరిగిందన్నారు. బంగారు పతకాలను ధనుంజయ్, తారక్, నాగూర్, రజిత పతకాలను ఖాసిం, కాంస్య పతకాలను సైఫన్నీసా, నందిని, ప్రణత, జఫరుల్లా, ఇమ్రాన్, మహేష్, రంగనాథ్ సాధించారని పేర్కొన్నారు. వారిని జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ ఈ శివశంకర్‌రెడ్డి అభినందించారు.

ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

ఫిర్యాదుదారుడి అర్జీ పరిశీలిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప అర్బన్ : ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్‌కు మొత్తం 136 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమానికి విచ్చేసిన వృద్ధులు, దివ్యాంగుల వద్దకే ఎస్పీ వెళ్లి ఫిర్యాదులు స్వీకరించారు. అప్పటికప్పుడే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వాటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీంతోపాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మైదుకూరులో విజిలెన్స్ దాడులు

రూ.3.87 లక్షల విలువైన విత్తనాలు సీజ్

విత్తనాలను సీజ్ చేస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

మైదుకూరు : మైదుకూరులో సోమవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విత్తన దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.3.87 లక్షల విలువైన జీలుగలు, పిల్లి పెసర విత్తనాలను సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ పి.శ్రీనివాసులరెడ్డి, విజిలెన్స్ ఏఓ లక్ష్మణ్ కుమార్, విజిలెన్స్ డీసీటీఓ ఖాజా హుస్సేన్, మైదుకూరు ఏఓ బాలగంగాధర్ రెడ్డి, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ పట్టణంలోని విత్తనాలను విక్రయించే దుకాణాలపై దాడులు చేశారు. స్థానిక బద్వేలు రోడ్డులోని శ్రీపవిత్ర సీడ్స్ గోడౌన్‌లో సరైన అనుమతులు లేకుండా ఉన్న జీలుగ, పిల్లి పెసర విత్తనాల నిల్వలను గుర్తించారు. గోదాములోని రూ.3.57 లక్షల విలువైన 5,100 కిలోల జీలుగలు, రూ.30 వేల విలువైన 50 కిలోల పిల్లి పెసర విత్తనాలను సీజ్ చేశారు. దుకాణం యజమానిపై 6(ఏ) కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాట్లాడుతూ సరైన అనుమతులు లేకుండా ఎవరైనా విత్తనాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్

కడప అగ్రికల్చర్ : ప్రకృతి వ్యవసాయ సాగు విస్తరణకు సిబ్బంది కృషి చేయాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. శనివారం కడపలోని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో రాజంపేట డివిజన్‌లోని రాజంపేట, సుండుపల్లి, నందలూరు, వీరబల్లి మండలాలకు సంబంధించిన క్యాడర్స్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో రైతులతో ఎటువంటి మోడల్స్ ఏర్పాటు చేసుకోవాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో 365 రోజులు భూమిని కప్పి ఉండేలా పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

రూ.80 లక్షల నష్టం

అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన సరుకు

బాధితులతో మాట్లాడుతున్న ఆకేపాటి అనీల్‌కుమార్‌రెడ్డి

రాజంపేట రూరల్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగసి పడటంతో 6 దుకాణాలలోని సరుకు కాలి బూడిద అయ్యింది. నిర్వాహకులకు రూ.80 లక్షల నష్టం వాటిల్లింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ పరిధిలోని మన్నూరులో మసీదు కాంప్లెక్స్‌ను 2021లో 6 రూములతో ఏర్పాటు చేశారు. అన్ని రూములకు కలిపి విద్యుత్ మీటర్‌లను ఒకే చోట ఏర్పరిచారు. ఇందులో 3 రూములను అద్దెకు తీసుకొన్న షేక్ ఖాదర్‌బాషా అల్ అమర్ ట్రేడర్స్ పేరుతో ఒక రూములో పెయింట్, ఒక రూములో ఎలక్ట్రికల్, ఒక రూములో శానిటరీ పైప్స్ ఏర్పాటు చేసుకున్నారు. అదే విధంగా ఒక రూములో పాశెం ఇస్మాయిల్ గురు రాఘవేంద్ర స్పేర్ పార్ట్స్ ఏర్పాటు చేసుకున్నారు. వేరొక రూములో షేక్ ఇంతియాజ్ ఇంతియాజ్ సొల్యూషన్‌ను ఏర్పరిచారు. మరొక రూములో చేజర్ల శంకరరాజు కూల్ డ్రింక్స్, ప్రొవిజన్స్‌ను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం అల్ అమర్ ట్రేడర్స్ వద్ద ఏర్పరిచిన విద్యుత్ మీటర్‌లో నుంచి రవ్వలు వెలువడ్డాయి. ఈ రవ్వలు పెయింట్ షాపులో ఉన్న కర్పంటాయిల్ మీద పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు అధికం కావడంతో పక్కన ఉన్న దుకాణాలలోని సరుకు కూడా కాలిపోయింది. ఇదే సమయంలో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

షేక్ ఖాదర్‌బాషాకు రూ.70 లక్షలు, చేజర్ల శంకరరాజుకు రూ.5 లక్షలు, పాశెం ఇస్మాయిల్‌కు రూ.3.50 లక్షలు, షేక్ ఇంతియాజ్‌కు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

పరామర్శ

షార్ట్ సర్క్యూట్‌తో నష్ట పోయిన బాధితులను ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించారు. నష్టాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధ్యక్షులు ఆకేపాటి అనీల్‌కుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని నిర్వాహకులను ఓదార్చారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనీల్ కుమార్‌రెడ్డి వెంట వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు, మైనారిటీ నాయకులు ఉన్నారు.

భార్యపై భర్త గొడ్డలితో దాడి

గాయపడిన లక్ష్మీదేవి

జమ్మలమడుగు రూరల్ : కట్టుకున్న భార్యపై భర్త గొడ్డలితో దాడి చేసిన సంఘటన జమ్మలమడుగు పట్టణంలో చోటు చేసుకొంది. ఎస్ఐ రామకృష్ణ ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నాగలకట్ట వీధిలో ఉంటున్న లక్ష్మీదేవి, వెంకటేశ్వరరెడ్డి దంపతులు పిల్లలతో కలసి ఉంటున్నారు. వెంకటేశ్వరరెడ్డి వృత్తి రీత్యా బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తరచూ భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో సోమవారం గొడవ జరిగి లక్ష్మీదేవి మెడపై వెంకటేశ్వరరెడ్డి గొడ్డలితో దాడి చేశాడు. ఈ సంఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఐచర్ వాహనం

పుంగనూరు : పట్టణంలోని బైపాస్ రోడ్డులో మరమ్మతుకు వచ్చి రోడ్డు పక్కన ఆపి ఉన్న లారీని ఐచర్ వాహనం ఢీకొన్న సంఘటన సోమవారం వేకువజామున జరిగింది. కడప నుంచి వి.కోటకు సిమెంటు లోడ్డుతో వెళ్తున్న లారీ రోడ్డు పక్కన ఆగి ఉండగా, మదనపల్లె నుంచి పలమనేరు వైపుగా వెళ్తున్న ఐచర్ వాహనం ఢీకొంది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు క్రైం : కుటుంబ కలహాల కారణంగా ఈ నెల 10న ఆత్మహత్యకు ప్రయత్నించిన బత్తల చంద్రశేఖర్(36) కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బేల్దారి పని చేస్తున్న చంద్రశేఖర్ కుటుంబ కలహాల కారణంగా పేడ రంగు పొడిని మద్యంలో కలుపుకొని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిశీలించిన వైద్యుడు మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతున్న అతను సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య శివవిజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

పోలీస్ కస్టడీకి అనుమతి

కడప అర్బన్ : కడప నగరంలోని రిమ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 6న కలమల్ల పెద్దదస్తగిరి (53)ని హత్య చేసిన ఘటనలో అదే నెలలో 18వ తేదీన 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం పోలీసుల చేత కుట్ర చేయించి మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డిని ఈ హత్య కేసులో ఇరికించారు. ఈ క్రమంలో నిత్యానందరెడ్డి ఈ నెల 11న న్యాయవాది ద్వారా కడపలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఎదుట లొంగిపోయారు. హత్య కేసు దర్యాప్తు అధికారి, ప్రస్తుత చిన్నచౌక్ సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిత్యానందరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. మరుసటిరోజు (ఈనెల 12న) కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. తరువాత 14 రోజులపాటు రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం కడప కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో వున్న నిత్యానందరెడ్డిని పోలీసులు మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పిటీషన్ వేశారు. సోమవారం కోర్టులో పిటిషన్‌పై వాదోపవాదాలు జరిగాయి. రెండు రోజుల పాటు కస్టడీకి అనుమతి ఇచ్చారు. దీంతో పోలీసు అధికారులు బండి నిత్యానందరెడ్డిని కడప కేంద్రకారాగారం నుంచి మంగళవారం తీసుకుని రానున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో గుర్తుతెలియని వ్యక్తుల మృతి

ఒంటిమిట్ట చెరువులో తేలియాడుతున్న మృతదేహం

ఆలంఖాన్‌పల్లెలో మృతి చెందిన యువకుడు

ఒంటిమిట్ట : జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఒంటిమిట్ట చెరువులో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం తేలింది. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన మేరకు..రామతీర్థం సమీపాన ఉన్న ఒంటిమిట్ట చెరువు కట్ట పక్కనే ఉన్న చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం తేలి ఉండటం గమనించిన అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. చీకటి పడటంతో చెరువులో ఉన్న మృతదేహాన్ని మంగళవారం ఉదయం బయటికి తీయనున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహం బయటకు వచ్చేంత వరకు మృతుడి వివరాలు కానీ, ఆనవాళ్లు కానీ తెలుపలేమని సీఐ స్పష్టం చేశారు.

ఆలంఖాన్‌పల్లెలో..

చెన్నూరు (వల్లూరు) : చెన్నూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలంఖాన్‌పల్లె ఇర్కాన్ సర్కిల్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయసు సుమారు 25 నుంచి 35 సంవత్సరాలు వుంటుందని తెలిపారు. నీలం రంగు టీ షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి కుడి చేతి మీద కరీం సాహెబ్, మెహరునీస్సా అని, కుడి మణికట్టు మీద టాబు అని, ఎడమ చేతి మీద అబ్దుల్ ఖాదర్ అని ఆంగ్ల భాషలో పచ్చ బొట్టు రాసి ఉన్నట్లు వివరించారు. ఇతని మరణానికి గల కారణాలు తెలియాల్సి వున్నదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లాసెట్‌లో రాష్ట్ర స్థాయి 7వ ర్యాంకు

షేక్ అల్మాస్

మదనపల్లె సిటీ : ఏపీ లాసెట్-2026 నిర్వహించిన ప్రవేశపరీక్షలో మదనపల్లెకు చెందిన షేక్ అల్మాస్ రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు సాధించారు. 5 సంవత్సరాల బీఎల్/ఎల్ఎల్‌బీ కోర్సులో చేరేందుకు మే 4వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఇందులో షేక్ అల్మాస్ వందకు 96 మార్కులు సాధించారు. ఆమె తల్లిదండ్రులు షేక్ సికిందర్, షేక్ గౌసియా. తండ్రి స్థానిక ఏవీ నాయుడు కాలనీ వద్ద వెల్డింగ్ షాపు నిర్వహిస్తున్నారు. షేక్ అల్మాస్ స్థానిక కదిరిరోడ్డులోని మదనపల్లె జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఎంపీసీ కోర్సు చదివింది. ఇంటర్‌లో 903 మార్కులు వచ్చాయి. చిన్నప్పటి నుంచి చదువులో బాగా రాణిస్తోంది. అన్న ఇర్షాద్ అలీఖాన్ న్యాయవాది కావడంతో.. తాను లాసెట్ రాసినట్లు తెలిపింది. ఎల్ఎల్‌బీ పూర్తి చేసి సివిల్స్‌కు ప్రిపేర్ కావడమే తన ధ్యేయమని పేర్కొంది. అల్మాస్‌ను పలువురు అభినందించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

SRI VENKATESWARA INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
Puliveedula Road, Tadigotla (V), C.K.Dinne (M), KADAPA, YSR District - 516003.
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU,Anantapur)
FACULTY RECRUITMENT
Applications are invited from eligible candidates for the Posts of Professors, Associate Professors and Assistant Professors in the Following specializations
1.Civil Engineering 2. Electrical and Electronics Engineering 3. Electronics and Communication Engineering 4. Computer Science and Engineering 5. Applied Mathematics & Statistics 6. English 7. Physics 8. Chemistry 9.Physical Director (Male & Female). 10. Skill Development Trainers (English & Aptitude) Non-Teaching Staff: Hostel Wardens (Male & Female), Receptionist (Female), Computer Operator, Lab Technician, Lab Assistant, Attenders. Qualifications : As per AICTE Norms. Candidates qualified in GATE/NET/SET or M.Tech / Ph.D from reputed institution's (IIT's / NIT's) will be given preference.Attractive Pay will be given for deserving Candidates. Applications along with passport size photo and Xerox copies of certificates should reach the college on or before 25.05.2026 by post or Through E-mail: Principal.bg@jntua.ac.in
For further details Contact : 8143317888, 9948466485, 9133353051
CHAIRMAN PRINCIPAL

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES
BOREWELLS
■ భూగర్భ జల పరిశోధన జి గుమదత్త జర్మన్ టెక్నాలజీతో, నూతన పద్ధతులతో సుదీర్ఘమైన అనుభవముతో, బోర్ పాయింట్ చూడబడును. K.V. రమణ, M.Sc., Geologist, సెల్ : 6302328007, 6302056479.
YOGA & MEDITATION
■ కడపలో - ఇన్నర్ ఇంజనీరింగ్ 7 రోజుల ప్రత్యేక కార్యక్రమం. ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతత, ఏకాగ్రత, ఒత్తిడి లేని జీవితం & పనిలో మెరుగుదల కోసం సులభమైన, శక్తివంతమైన సాధన. తేది : మే 20 నుండి 26 వరకు. రిజిస్ట్రేషన్. M: 7093940863, 9381214456
WANTED
■ నెల్లూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 13867/- రూము ఫ్రీ / భోజనం ఫ్రీ. Age : 20 Yrs to 48 Yrs. సంప్రదించండి. సెల్ : 99594 44086
WANTED TEACHERS
■ Wanted Teachers to teach in Kadapa LKG to 2nd Class Lady Teachers 6th to 10th Class-All Subjects. Warden & PET, Hostel Facility for Non Local Teachers. Cell : 9866300506.
■ WANTED TEACHERS! Pre-Primary, Primary (All Subjects) & High School (All Subjects), Receptionist & PET (లేడీ), డ్రైవర్, ayas, కడప టౌన్. 8074511299, 08562475011.
■ Wanted Teaching Staff, LKG, Primary, Secondary Classes (All Subjects). Non Teaching Staff, Admin. HB Model School Kadapa. Cell : 77955 41518.
■ WANTED TEACHERS Maths 7th to 9th (40000-45000), English 7th & 8th (35000-40000), Hindi 6 to 8th (30000 to 40000), PET (30000-35000) Food & Accommodation Free. How to Apply : Interested Candidates, Please Come Along With Your Resume/CV. Contact No : 7396879051, 9502485242.
సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409
గమనిక
సాక్షి పత్రిక మరియు దినపత్రికలో ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, బాగుంది అని నమ్మి పంపించిన పెట్టుబడులు లేదా డబ్బులు కోసం మీ పరిధులను కోరండి మరియు ప్రకటనలలో తెలిపిన విధంగా లేదా మోసపూరితంగా ప్రవర్తించిన పక్షంలో సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోగలరు. మరియు ఈ పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు బ్రాంచ్/ఏ / డిపాజిట్ చేయవద్దు. మోసపోకుండా ఈ విషయాన్ని గమనించగలరు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వసనీయత మరియు వేదన !
CO SAM, CIRCLE OFFICE
డి.నెం.9-35, కాపూరి టవర్స్, 1వ అంతస్తు, కాపయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007. E Mail: cs8332@pnb.co.in
డిమాండ్ నోటీసు (చర/స్థిరాస్తుల కొరకు)
ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతకు ఈ నోటీసు జారీ చేయబడినది : వారు బ్యాంకు నుండ